21)బౌళి

ప॥ నందగోపనందనుండే నాటిబాలుడు। ఇందు నేడే రేపల్లె నేచి పెరిగెను॥

చ॥ పువ్వువంటిమఱ్ఱియాకుపొత్తి బవళించనేర్చె। యెవ్వడో కాని తొల్లె యీబాలుడు।
ముప్వంకవేదములను ముద్దుమాట లాడనేర్చె। యెవ్వరూ గొంత నేర్పనేటికి॥

చ॥ తప్పటడుగు లిడగనేర్చె ధరణియందు నాకసమున। నెప్పుగా రసాతలమున నొంటి తొల్లియే।
రెప్పలెత్తి చూడనేర్చె రేసీ జెంద్రునందు పగలు। గొప్పసూర్యునందు నింక గొత్త నేర్పనేటికే॥

చ॥ మంచివెన్న బువ్వ లిపుడు మలసి యారగించనేర్చె। సంచితముగ శ్రీవేంకటాద్రిమీదను।
యెంచి యప్పలప్పలనుచు యెనసి కాగలించనేర్చె। దించరానివురముమీద దివ్యకాంతము॥